TEL : T/TG/2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు  తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..

మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9440555990

సంపుటి : 01 సంచిక : 276 | మంగళవారం జూన్ 10 2025 | పబ్లిషర్ హైదరాబాద్ | పేజీలు 5 | వెల-5

# సిఎం రేవంత్‌ను కలిసిన అడ్లూరి, రామచంద్రనాయక్




కొత్తగా రాష్ట్ర మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన నేపథ్యంలో జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అడ్లూరి లక్ష్మణ్ మర్యాదపూర్వకంగా కలిసారు. తనకు మంత్రిర్గంలో చోటు కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. సిఎం కూడా అఆయనను అభినందించారు. అడ్లూరి ధర్మపురి నియోజకవర్గం నుంచి ప్రాతినిథ్యం వహిస్తున్నారు. అలాగే శాసనసభ డిప్యూటీ స్పీకర్ గా నియమితులైన నేపథ్యంలో జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఎమ్మెల్యే రామచంద్ర నాయక్ మర్యాదపూర్వకంగా కలిసారు. తనకు ఉన్నత పదవిలో అవాకాం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. .

## ఓబుళాపురం మైనింగ్ కేసు..

**దోషుల పిటిషన్లపై విచారణ వాయిదా**

ఓబుళాపురం మైనింగ్ కేసుపై తెలంగాణ హైకోర్టు విచారణ జరిపింది. తదుపరి విచారణను మంగళవారానికి వాయిదా వేసింది.

2లో

## హైదరాబాద్‌లో గ్లోబల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఆన్ మిల్లెట్స్‌కు శంకుస్థాపన

కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ హైదరాబాద్‌లో పర్యటించారు. నగరంలోని ఐసీఎఆర్-భారత ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్స్ రీసెర్చ్ ప్రాంగణంలో గ్లోబల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఆన్ మిల్లెట్స్ పేరుతో ఏర్పాటు కానున్న సంస్థకు శంకుస్థాపన చేశారు.

2లో

## 11 ఏళ్ల మోదీ పాలన..

**ప్రజాసేవలకు స్వర్ణయుగం: అమిత్ షా**



**11 ఏళ్ల మోదీ పాలన ప్రజా సేవలకు 'స్వర్ణయుగం' లాంటిదని కేంద్ర మంత్రి అమిత్ షా కొనియాడారు. ఆయన ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారని గుర్తుచేశారు.**

దిల్లీ: ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ మూడోసారి బాధ్యతలు చేపట్టి సోమవారానికి ఏడాది పూర్తయింది. ఈ సందర్భంగా కేంద్ర హెూంమంత్రి అమిత్ షా 'ఎక్స్' వేదికగా మోదీ పాలనపై ప్రశంసలు కురిపించారు. ప్రధాని మోదీ నేతృత్వంలోని 11 ఏళ్ల పాలనను.. ప్రజాసేవ పట్ల సంకల్పం, కృషి, అంకితభావంతో కూడిన 'స్వర్ణయుగం'గా అభివర్ణించారు. పేజి 2లో

## కాళేశ్వరంపై అసత్య ఆరోపణలు చేసి.. నోటీసులతో వేధిస్తున్నారు:



కాళేశ్వరం ప్రయోజనాలు ప్రజలకు తెలుసని, కేసీఆర్‌ను బద్నాం చేయడమే భాజపా, కాంగ్రెస్ అజెండా అని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు.

2లో

# ఆర్టీసిని గట్టెక్కించిన ఘనత కాంగ్రెస్‌దే

**గత ప్రభుత్వం వదిలించుకోవాలని చూసింది**

**సూర్యాపేటలో 45 ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించిన భట్టి**




గతబిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆర్టీసీని పూర్తిగా మూసేయాలని చూసారని, కానీ కాంగ్రెస్ వల్లే ఆర్టీసీ బతికిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. గత పాలకులు ఉంటే ఆర్టీసీ ఎప్పుడో కనుమరుగయ్యేదన్నారు. సూర్యాపేట ఆర్టీసీ డిపోలో 45 ఎలక్ట్రిక్ర్ బస్సులను మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలసి భట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన..మహాలక్ష్మి పథకంలో ఆర్టీసీ గట్టెటెక్కిందన్నారు. కాలుష్య రహిత తెలంగాణ లక్ష్యంతో పనిచేస్తున్న ఆర్టీసీకి అభినందనలు తెలిపారు. గత ప్రభుత్వం ఆర్టీసీని వదిలించుకుని ప్రయత్నం చేసింది. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఆర్టీసీని కాపాడే ప్రయత్నం చేస్తుంది. ఓఆర్ఆర్ పరిధిలో 2,800 ఈవీ బస్సులను తీసుకొచ్చాం. పేజి 2లో

## బస్ పాస్‌దారుకుల ఆర్టీసీ షాక్

**భారీగా పెరిగిన పాస్ ధరలు**

ప్రయాణికులకు తెలంగాణ ఆర్టీసీ బిగ్ షాక్ ఇచ్చింది. బస్ పాస్ ఛార్జీలను పెంచింది. బస్ పాస్ ఛార్జీలను 20 శాతం మేర పెంచుతూ టీజీఎస్ఆర్టీసీ సోమవారం కీలక నిర్ణయం తీసుకుంది.

2లో

## పాడి కౌశిక్‌రెడ్డిపై కేసును కొట్టేసేందుకు తెలంగాణ హైకోర్టు నిరాకరణ



హైదరాబాద్: భారాస ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై నమోదైన కేసును కొట్టేసేందుకు తెలంగాణ హైకోర్టు నిరాకరించింది. కమలాపురం పోలీసుస్టేషన్‌లో నమోదైన కేసును కొట్టేయాలంటూ కౌశిక్‌రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం.. 188 సెక్షన్‌ను కొట్టేసింది. పోలీసులు నమోదు చేసిన మిగతా సెక్షన్లలో విచారణ ఎదుర్కోవాల్సిందేనని ఆదేశించింది. 2023లో అసెంబ్లీ ఎన్నికల ప్రచార సమయంలో తనను గెలిపించకుంటే కుటుంబంతో సహా ఆత్మహత్య చేసుకుంటానని కౌశిక్‌రెడ్డి వ్యాఖ్యలు చేశారు. దీనిపై నోడల్ అధికారి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కౌశిక్‌రెడ్డి వ్యాఖ్యలపై ప్రస్తుతం నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో కేసు పెండింగ్‌లో ఉంది. ఇప్పటికే దీనిపై కమలాపురం పోలీసులు అభియోగపత్రం దాఖలు చేశారు.

## పథకం మేరకే ప్రభాకర్‌రావు లొంగుబాటు

ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడిగా ఉన్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు పథకం మేరకే లొంగిపోయారని కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యానించారు.



2లో

**ఘోరం: రైల్లో నుంచి జారిపడిన ప్రయాణికులు..**

# ఐదుగురు మృతి

ముంబయి: మహారాష్ట్రలోని థాణె జిల్లాలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. రద్దీగా ఉన్న లోకల్ రైలు నుంచి పలువురు ప్రయాణికులు జారిపడ్డారు. ఈ ఘటన లో ఐదుగురు మృతిచెందగా మరికొందరికి గాయాలయ్యాయి. థాణెలోని ముంబ్రా, దివా స్టేషన్ల మధ్య సోమవారం ఉదయం ఈ ప్రమాదం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..ముంబయిలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ టర్మినస్ నుంచి థాణె కసారా బయల్దేరిన లోకల్ రైలులో ప్రయాణికులు కిక్కిరిసిపోయారు. పేజి 2లో




మన వెలుగు
ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక
MANA VELUGU TELUGU DAILY

మంగళవారం జూన్ 10 2025

# సంపాదకీయం

## తెలంగాణ జీవన స్పర్శ బాపు




ఎవరికైనా తల్లిదండ్రులే ఆదర్శం. బిడ్డలకు వారే నిజమైన హీరోలు. హీరోలంటే 'రీల్' జీవితంలోని వారు కాదు, 'రియల్' జీవితంలోని వారు. ఆ తల్లిదండ్రులు లేని రోజొకటి వస్తుందనే విషయం ఊహకు కూడా రాదు. అకస్మాత్తుగా కన్నవారు దూర మైతే ఆ దుఃఖం ఎంత వేదనాభరితమో ఊహించాల్సిందే. గడ్డం సతీష్ పుస్తకం 'బాపు' అలాంటి వేదనాభరిత తలపోత. గడ్డం సతీష్ తండ్రి రామస్వామి తెలంగాణ పల్లె పేద రైతు. తల్లి అజ్జిరవ్వ (వజ్రమ్మ). 30 గుంటల తరిపొలం, 10 గుంటల శెల్క (పెరడి)లో జీవితమంతా ఆ మట్టితోనే బతికిన పేద రైతు. ఆరుగాలం కష్టించి పనిచేసినా ఆ పూటకు ఎల్లదీసుకోవటమే కనాకష్టంగా జీవితాన్ని గడిపిన కష్టబోతు. ఉన్నొక్క బిడ్డ పెండ్లి కోసం తరిపొలాన్ని, కన్న కొడుకు కాలేజీ ఫీజు కోసం ఇంటి పైకప్పుగా ఉన్న రేకులను అమ్మిన కూలి రైతు. ఆయన జీవితాన్ని చెప్పే క్రమంలో తెలంగాణ జీవన సౌందర్యం ఈ పుస్తకం పేజీల నిండా పరుచుకున్నది. 'బాపు'లో విజువల్ ఫ్రేమ్ లన్నీ రవివర్మ గీసిన అందమైన సహజమైన తెలంగాణ జీవన చిత్రాల వంటివి. ఈ పుస్తకంలో ఉన్న ఇరవై రెండు దృశ్య ఖండికలలో మొదటి మూడు సతీష్ తండ్రి గడ్డం రామస్వామి స్మరణలో రాసినవి కాగా, తర్వాతి ఆరు ఆయనతో ఉన్న ఆవిరవని అనుభవాలు, జ్ఞాపకాలు. సతీష్ రాతలో ఉత్తర తెలం గాణ యాస వన్నెలద్దుకున్నది. తెలంగాణ మట్టి పరిమళం అద్దుకున్న భాష ఎంత అందమైనదో సతీష్ రాసిన ప్రతి వాక్యం లోనూ కనపడుతుంది:

"ఎప్పుడు అడ్లమ్మినా లాగోడి కర్సులు, కైకిలోళ్ల కర్సులు అన్నివోను మిగిలేటియి రెండు వేలో, మూడు వేలో. అవిదెచ్చి అజ్జిరవ్వకిస్తే వాటిని ఓరకు వెట్టేది అమ్మ. ఓరకు వెట్టుడంటే బ్యాంకు లాకర్లనో, అల్మార్లనో గాదు. ఇటుకపెల్లల కిందనో, బియ్యం సంచిల్నో.. సందుగుల్నో దాసివెట్టేది. ఇగ ఇంట్ల పైసలుంటే బాపు చేతులుత్తగుండయి. వాటిని నాల్గయిదు సార్లు లెక్కవేద్తడు. అట్లెందుకు, అన్ని సార్లు లెక్కవెడ్తవే బాపు.. అని నేనోసారి అడిగిన. 'మీ అయ్య ఊకె లెక్కవెడ్తే పైసలు డబులైతయిరా' అని అజ్జిరవ్వ పరాష్కమాడుకుంట ఇల్లూడుస్తున్నది. 'నిజమేనానె బాపు' అని అడిగిన. 'దాని మొకం.. అదట్లనే ఒర్రుతది బిడ్డా. మన జేతుల గిన్నిగనం పైసలెప్పుడుంటయిరా, అడ్ల పైసలొచ్చినప్పుడేనాయె! రెండు మూడ్రోజులైతే ఎక్కడియక్కడ గడ్తం. అట్లా గట్టినంక మనకేం ఉంటయి. ఐదార్నెల్లు కట్టవడ్డె అచ్చిన పైసల్ని నాలుగైదు సార్లనన్న లెక్కవెట్టుకోవద్దారా? కట్టాన్ని కండ్ల నిండా సూసుకోవద్దారా కొడుకా?" ('రేకుల కింద రెక్కలు')

ఆరుగాలం కష్టపడి పంట చేతికొచ్చినంక పెట్టుబడులు, చేసిన అప్పులు పోను ఏమీ మిగలని జీవితాలకు, వడ్లు మార్కెట్‌కు పంపి అమ్మిన తర్వాత వచ్చిన బిల్లు పైసలనే తనివిదీరా లెక్కవెట్టి తుర్తిపడే తెలంగాణ రైతు జీవితాల మురిపాలు, ఆనందాలకు ఇదొక తార్కానం.

తెలంగాణ జన జీవితంలోని కష్టనష్టాలు, కన్నీళ్లు, చిన్న చిన్న ఆనందాలు, పిల్లల మురిపాలు ఒక ఎత్తు అయితే, శ్రమజీవుల జీవనంలోని ప్రజాస్వామికత మరో ఎత్తు. స్త్రీ పురుష సమానత్వం విలువల గురించి సిద్ధాంతాలు, వాద సంవాదాలు ఎన్నో ఉన్నాయి. కానీ, సహజంగానే తెలంగాణ జన జీవితంలో ప్రజాస్వామికత, స్త్రీ పురుష సమానత్వం అడుగడుగునా కనిపిస్తుంది. గడ్డం సతీష్ తండ్రి రామస్వామి, తల్లి అజ్జిరవ్వనే తీసుకుంటే%-% రామస్వామి పొద్దున ఎగిలివారంగనే (అంటే ఉదయం నాలుగున్నర ఐదు గంటలకు) లేసి పొయ్యి అంటివెడ్తడు. కిరసనాయిల్, ఇంకా ఇతర చెత్తా చెదారం లేకుండనే పొయ్యి అంటివెట్టుట్ల అతనికి అతనే సాటి. పొయ్యి అంటివెట్టి ఇంటిల్లి పాదికి ఆ పొయ్యి మీద చాయ వెడ్తడు. ఆ తర్వాత అజ్జిరవ్వ లేసి బాసన్లు తోమి పొయ్యి అల్కి, ఇంటిముంగట వాకిలు ఊడుస్తది. అప్పుడు రామస్వామి బోరింగ్ కాన్నుంచి బిందెల నీళ్లు తెచ్చి వాకిట్ల సల్లుతడు. రామస్వామి నీళ్లు జల్లితే అజ్జిరవ్వ ముగ్గులేస్తది. అజ్జిరవ్వ బట్టలుతికితే రామస్వామి ఆరేస్తడు. ఏడెనిమిది గంటలకల్ల ఇంత వండి బిడ్డకు బడికి సద్దిగట్టి, మిగిలింది గిన్నెల వెట్టుకొని, నెత్తిమీద గంప ఎత్తుకొని బాయికాడికి బయల్దేరుతరు. ముంగట రామస్వామి, ఎనుక అజ్జిరవ్వ. రామస్వామి వాడ్కకల్లు ఇంత తాగి సొలుగుకుంట వచ్చినా అజ్జిరవ్వ పరాష్కం ఆడుకుంటనే మొట్టీలు మొత్తినా, రామస్వామి నవ్వుకుంటనే, "ఇగ సాల్ తియ్యే.. ఎగసెక్కాలు. నేను కొంచెం సొల్గిన కనీ.. కిందవడి ఇజ్జిత్ కచ్రా చేసుకొని ఎచ్చీర్కం కాలె తియ్యే" అని చెప్పుకుంటడు. ఎన్ని కష్టాలొచ్చినా కలిసి మాట్లాడుకొని ఎల్లదీసుకునే ఉపాయం జేస్తరు. ఆలు మొగలుగా స్త్రీ పురుషుల సహజీవనం ఎంత ప్రజాస్వామికంగా ఉంటదో తెలంగాణ జన జీవితమే తార్కానం.

ఈ ప్రజాస్వామిక జీవనం యాంత్రిక మధ్యతరగతి నగర జీవితాల్లో చూడటం సాధ్యం కాదు. పిల్లలను నాలుగైదేండ్ల నుంచే ప్రత్యేక పడకగదుల్లో బంధించే నవనాగరిక జీవనంలో అమ్మానాన్నల అనురాగ స్పర్శ వారికి అందుతున్నదా? నిజానికి ఇవ్వాళ పిల్లల్లో ఉన్న మానసిక వికారాలకు పునాది ఇక్కడనే ఉన్నదా? ఈ మధ్యన బంధువు పురుడు పోసుకుంటే%-% పరామర్శ కోసం ఓ హాస్పిటల్‌కు పోయిన. పుట్టిన ఒక రోజు పసికందు ఏడుస్తుంటే, ఆపరేషన్ తర్వాత ఇంకా కదల్లేని స్థితిలో ఉన్న తల్లి దగ్గర పడుకోబెడితేనే పాపకు తల్లి స్పర్శ అందుతుందనీ, అప్పుడే పాప ఏడుపు మానుతుందని నర్సులు చెప్పటం విని

### ఘోరం: రైల్లో నుంచి జారిపడిన ప్రయాణికులు..

# ఐదుగురు మృతి

మొదటిపేజీ తరువాయి

రద్దీ కారణంగా అనేక మంది డోర్ల వద్ద వేలాడుతూ కన్పించారు. రైలు ముంబ్రా స్టేషన్ సమీపంలోకి రాగానే ప్రయాణికులు అదుపుతప్పారు. దీంతో 10-12 మంది ప్రయాణికులు జారి పడిపోయారు. అదే సమయంలో పక్కనే ఉన్న పట్టాలపై ఎక్స్‌ప్రెస్ రైలు వెళ్లింది.

ఈ ఘటనలో ఐదుగురు ప్రయాణికులు మృతిచెందగా.. మిగతా వారికి గాయాలయ్యాయి. సమాచారమందుకున్న రైల్వే పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఘటనపై దర్యాప్తు చేపట్టినట్లు రైల్వే అధికారులు వెల్లడించారు. ప్రమాదం కారణంగా ఈ మార్గంలో రైళ్ల రాకపోకలకు అంతరాయం కలిగింది.

## బస్ పాస్‌దారుకుల ఆర్టీసీ షాక్

మొదటిపేజీ తరువాయి

సాధారణ ప్రజలతోపాటు- స్టూడెంట్ పాస్ ధరలను సైతం పెంచింది. ప్రస్తుతం ఆర్డినరీ బస్ పాస్ నెలకు రూ.1,150 ఉండగా.. దానిని రూ. 1,400కు పెంచింది. అలాగే మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్ పాస్ ధర ప్రస్తుతం రూ.1,300 ఉండగా.. ఆ ధరను రూ.1,600కు పెంచింది. ఇక మెట్రో డీలక్స్ పాస్ రూ.1,450 ఉండగా.. ఆ ధరను రూ.1,800కు పెంచింది. అలాగే గ్రేటర్ హైదరాబాద్, గ్రీన్ మెట్రో ఏసీ బస్ పాస్ ధరలనూ పెంచుతూ నిర్ణయం తీసుకుంది. కొత్త బస్ పాస్ ధరలు ఈరోజు నుంచే అమల్లోకి వస్తాయని టీజీఎస్ ఆర్టీసీ స్పష్టం చేసింది. ఈ ఛార్జీల పెంపుతో నగరవాసులపై అదనపు భారం పడనుంది. మరోవైపు రేవంత్ రెడ్డి ప్రభుత్వం మహిళల కోసం మహాలక్ష్మి పేరుతో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించింది. ఈ పథకం అమలుతో ఆర్టీసీ తీవ్ర నష్టాల బాటలో నడుస్తోందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి నెలకొందని మండిపడుతున్నారు. మరోవైపు తమ జీతభత్యాలు పెంచాలంటూ ఆర్టీసీ కార్మికులు గత నెలలో సమ్మెకు పిలుపునిచ్చిన విషయం విదితమే. అయితే ఆర్టీసీ కార్మిక నేతలతో ప్రభుత్వం చర్చలు జరిపింది. దీంతో ఈ సమ్మెను ఆర్టీసీ కార్మికులు తాత్కాలికంగా వాయిదా వేశారు.ఇక అదే సమయంలో ఆర్టీసీ కార్మికుల సమ్మె పిలుపుపై సీఎం రేవంత్ రెడ్డి ఓ కార్యక్రమం వేదికగా స్పందించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.లక్షల కోట్ల అప్పులు చేసిందని విమర్శించారు. ఆ అప్పులకు వడ్డీలు చెల్లించడంతోనే తమ ప్రభుత్వానికి వస్తున్న ఆదాయంలో కొంత భాగం వెళ్లిపోతుంద న్నారు. అలాంటి వేళ ఆర్టీసీ కార్మికులు సమ్మెకు దిగితే.. పరిస్థితి మరింత కష్టంగా మారుతోందని సీఎం స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో సమ్మెపై పునరాలోచన చేసుకోవాలంటూ ఆర్టీసీ కార్మిక నేతలకు సూచించారు. అలాంటి వేళ.. ప్రభుత్వంతో జరిగిన సమావేశంలో ఏకాభిప్రాయానికి వచ్చిన ఆర్టీసీ కార్మిక నేతలు ఈ సమ్మెను వాయిదా వేసిన సంగతి తెలిసిందే.

# 11 ఏళ్ల మోదీ పాలన..

### ప్రజాసేవలకు స్వర్ణయుగం: అమిత్ షా

మొదటిపేజీ తరువాయి

మోదీ మూడో హయాంలో మనదేశం స్వావలంబన వైపు వేగంగా పరుగులు తీస్తుందన్నారు.

"దేశ ప్రజల జీవితాల్లో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చి.. భారత్‌ను ప్రతి రంగంలోనూ నంబర్ వన్‌గా మార్చేందుకు ఈ ప్రయాణం కొనసాగుతోంది. ఆర్థిక పునరుద్ధరణ, సామాజిక న్యాయం, సాంస్కృతిక గౌరవం, జాతీయ భద్రతతో కొత్త శకాన్ని దేశం చూస్తోంది. బలమైన నాయకత్వం, దృఢమైన సంకల్పం, ప్రజాసేవ పట్ల తపన ఉంటే.. సుస్థిర పాలనను అందించొచ్చని మోదీ ప్రభుత్వం నిరూపించింది" అని అమిత్ షా కొనియాడారు.

2014లో మోదీ ప్రధాని బాధ్యతలు చేపట్టేనాటికి కేంద్ర ప్రభుత్వంలో ఎన్నో విధానపరమైన లోపాలు ఉన్నాయని అమిత్ షా గుర్తుచేశారు. కుంభకోణాలు తారస్థాయికి చేరాయని, ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిపోయిందని అప్పటి యూపీఏ సర్కారును విమర్శించారు. అస్తవ్యస్తమైన వ్యవస్థలను మోదీ సర్కారు గాడిలో పెట్టిందని అన్నారు. 11 ఏళ్ల ఆయన పాలనలో దేశాభివృద్ధి వేగంగా పయనిస్తోందని అన్నారు.

రైతులు, మహిళలు, దళితులు, అణగారిన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా విధానపరమైన నిర్ణయాలు తీసుకున్నారని కేంద్రమంత్రి తెలిపారు. బుజ్జగింపు రాజకీయాలకు బదులు.. సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్, సబ్‌కా ప్రయాస్ అనే నినాదంతో ముందుకు సాగుతున్నారని అన్నారు. జాతీయ భద్రతా విధానంలో కఠిన వైఖరి అవలంబిస్తున్నామని, జమ్మూకశ్మీర్, ఈశాన్య భారతంలో శాంతిని నెలకొల్పామని గుర్తుచేశారు. నక్సలిజం చివరి దశలో ఉందన్నారు. ఉగ్రవాదులు ఎక్కడ నక్కినా వదిలిపెట్టేదే లేదని 'ఆపరేషన్ సిందూర్'తో మోదీ సర్కారు స్పష్టమైన హెచ్చరికలు చేసిన విషయాన్ని ప్రస్తావించారు.

### కాళేశ్వరంపై అసత్య ఆరోపణలు చేసి..

# నోటీసులతో వేధిస్తున్నారు:

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: కాళేశ్వరం ప్రయోజనాలు ప్రజలకు తెలుసని, కేసీఆర్‌ను బద్నాం చేయడమే భాజపా, కాంగ్రెస్ అజెండా అని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్(%ఖు=%) అన్నారు. కాళేశ్వరం అంశంపై ఏర్పాటు చేసిన సిట్ ఎదుట సోమవారం మాజీ మంత్రి హరీశ్‌రావు హాజరయ్యారు. ఈ నేపథ్యంలో కేటీఆర్ కాళేశ్వరం గురించి మీడియాతో మాట్లాడారు. మరో దేశంలో ఈ ప్రాజెక్టును నిర్మించి ఉంటే చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయేదని, మన దేశంలో కాంగ్రెస్, భాజపా రాజకీయాలకు పావుగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.

"ప్రాజెక్టు అనేది వ్యక్తిగత నిర్ణయం కాదు. మంత్రివర్గ ఆమోదంతోనే నిర్మాణం చేపట్టాం. కాళేశ్వరం ప్రాజెక్టు ప్రభుత్వ విధానపరమైన నిర్ణయం. ఆచరణలో పెట్టే బాధ్యత అధికారులు, యంత్రాంగంపై ఉంటుంది. ప్రాజెక్టు నిర్మాణంలో ఎలాంటి అవకతవకలు జరగలేదు. కాళేశ్వరం అంశంలో దాచాల్సిందేమీ లేదు. అసత్య ఆరోపణలు చేస్తూ నోటీసులతో వేధిస్తున్నారు. కమిషన్ ముందు హరీశ్‌రావు పూర్తి అంశాలు వివరించారు. కేసీఆర్ కొత్తగా చెప్పేదేమీ ఉండదు. రాష్ట్రాన్ని సర్వనాశనం చేసే విధ్వంసకర కాంగ్రెస్ ప్రభుత్వ పాలన నడుస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వ తాటాకు చప్పుళ్లకు భయపడే వారెవరూ భారాసలో లేరు. మీడియా మేనేజ్‌మెంట్‌తో ప్రధాని మోదీ దృష్టిలో పడేందుకు రేవంత్‌రెడ్డి ప్రయత్నాలు చేస్తున్నారు" అని కేటీఆర్ విమర్శించారు.

# పథకం మేరకే

## ప్రభాకర్‌రావు లొంగుబాటు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడిగా ఉన్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు పథకం మేరకే లొంగిపోయారని కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యానించారు. సిట్ విచారణలో ఆయన ఇచ్చిన వాంగ్మూలాన్ని బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభాకర్‌రావుకు కేసీఆర్ కుటుంబంతో అమెరికాలో కౌన్సిలింగ్ పూర్తయిందని అందుకే ఆయన లొంగిపోయారని చెప్పారు. కాంగ్రెస్, భాజపా, భారాస నేతల ఫోన్లు ట్యాప్ చేశారని విమర్శించారు.

"జడ్జిల ఫోన్లు కూడా ట్యాప్ చేసిన ఘనుడు ప్రభాకర్‌రావు. ఎవరి ఆదేశాలతో ఫోన్ ట్యాపింగ్ చేశారో ప్రజలకు తెలియాలి. ఫోన్ ట్యాప్ చేసి ఏం చేశారు? ఆడియోలు ఎవరికి పంపారు? ట్యాపింగ్ ఆడియోలను అడ్డుపెట్టుకొని ఎవరిని బెదిరించారు? కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసం సన్నగిల్లుతోంది. కాంగ్రెస్ వచ్చాక ఒక్క అవినీతి కేసు విచారణ ముందుకు సాగలేదు. ప్రభాకర్‌రావు, సూత్రధారులను దోషులుగా తేల్చాల్సిందే" బండి సంజయ్ డిమాండ్ చేశారు.

# ఆర్టీసిని గట్టెక్కించిన ఘనత కాంగ్రెస్‌దే

మొదటిపేజీ తరువాయి

రాష్ట్ర వ్యాప్తంగా ఈవీ బస్సులను దశల వారిగా ప్రవేశపెడతాం. మహాలక్ష్మి పథకాన్ని విజయవంతంగా నడుపుతున్నాం. దేశంలో విజయవంతంగా నడిపిన రాష్ట్రం లేదు . 182 కోట్ల జీరో ఉచిత టిక్కెట్లు- ఇచ్చాం. 6088 కోట్ల రూపాయలు మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీకి చెల్లించాం. మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీని ఆర్థికంగా పరిపుష్టి చేశాం. లేదంటే ఆర్టీసీకి ఆర్థికంగా నిలదొక్కుకునే పరిస్థితి ఉండేది కాదని అన్నారు భట్టి విక్రమార్క. మహాలక్ష్మి పథకం పేరిట ఉచిత ప్రయాణంతో కొందరు ఆందోళన చెందారని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. మహిళలు ఉచిత ప్రయాణం చేసినా ప్రభుత్వం ఆర్టిసికి డబ్బులు చెల్లించిందని అన్నారు. ఆర్టిసిలో ప్రయాణించిన మహిళలకు 182 కోట్ల జీరో టికెట్లు జారీ చేసిందని తెలియజేశారు. ఆర్టిసికి ప్రభుత్వం రూ. 6,088 కోట్లు- చెల్లించిందని, ఆర్టిసి బస్సులు పూర్తి సామర్థంతో నడుస్తున్నాయని చెప్పారు. పూర్తి సామర్థంతో నడుస్తున్నందునే ఆర్టిసి నిలదొక్కుకుందని పేర్కొన్నారు. మారిన పరిస్థితులకు అనుగుణంగా ఆర్టిసిని ఆధునీకరిస్తున్నామని, ప్రజా ప్రభుత్వం చొరవతోనే ఆర్టిసి లాభాల బాటతో నడుస్తోందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం లేకపోతే ఆర్టిసి సంస్థ ఉండేది కాదని, హైదరాబాద్ ను కాలుష్య రహితంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ఒఆర్ఆర్ లోపల 2,800 బ్యాటరీ బస్సులు తీసుకు వచ్చాం అని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు పద్మావతి , సామెల్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవర్ , ఎస్పీ నరసింహ, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి పాల్గొన్నారు. బస్సులు ప్రారంభించిన తర్వాత బస్సులో మంత్రులు,ఎమ్మెల్యేలు ప్రయాణించారు.

# ఓబుళాపురం మైనింగ్ కేసు..



మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: ఓబుళాపురం మైనింగ్ కేసుపై తెలంగాణ హైకోర్టు విచారణ జరిపింది. తదుపరి విచారణను మంగళవారానికి వాయిదా వేసింది. ఓఎంసీ కేసులో సీబీఐ కోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ దోషులు గాలి జనార్దన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాజగోపాల్, అలీఖాన్ వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. సీబీఐ కోర్టు తీర్పు యాంత్రికంగా ఉందని అందులో పేర్కొన్నారు. బెయిల్ మంజూరు చేయాలని కోరారు. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకోకుండానే సీబీఐ కోర్టు తీర్పు వెలువరించిందని చెప్పారు.

కేసు విచారణ సందర్భంలో గాలి జనార్దన్‌రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి మూడున్నరేళ్ల పాటు జైలు శిక్ష అనుభవించినట్లు వారి తరఫు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. నేరాలకు పాల్పడినందుకే సీబీఐ కోర్టు శిక్ష విధించిందని సీబీఐ తరఫు న్యాయవాది చెప్పారు. ఇరువైపుల వాదనలు విన్న న్యాయస్థానం తదుపరి విచారణను మంగళవారానికి వాయిదా వేసింది.

### హైదరాబాద్‌లో గ్లోబల్ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఆన్ మిల్లెట్స్‌కు శంకుస్థాపన





మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ సోమవారం హైదరాబాద్‌లో పర్యటించారు. నగరంలోని ఐసీఏఆర్-భారత ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్స్ రీసెర్చ్ ప్రాంగణంలో గ్లోబల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఆన్ మిల్లెట్స్ పేరుతో ఏర్పాటు కానున్న సంస్థకు శంకుస్థాపన చేశారు. ఈ సంస్థ సిరిధాన్యాల పరిశోధన, అభివృద్ధి శిక్షణ, ప్రాచుర్యం కల్పించే దిశగా కీలక మైలురాయిగా నిలుస్తుందని శివరాజ్‌సింగ్ అభిప్రాయపడ్డారు. ప్రపంచవ్యాప్తంగా మిల్లెట్ల ప్రాముఖ్యతను పెంపొందించేందుకు ఇది మార్గదర్శకంగా పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర వ్యవసాయశాఖ సహాయమంత్రి భగీరథ్ చౌదరి, రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, వ్యవసాయ పరిశోధకులు, శాస్త్రవేత్తలు, రైతులు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో పర్యటిస్తున్న కేంద్రమంత్రులు శివరాజ్‌సింగ్ చౌహాన్, భగీరథ్ చౌదరిని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడానికి కొన్ని అభ్యర్థనలతో కూడిన లేఖను వారికి అందించారు. "కొబ్బరి అభివృద్ధి బోర్డు ప్రాంతీయ కార్యాలయాన్ని రాష్ట్రంలో నెలకొల్పాలి. ఆయిల్‌పామ్ రైతులకు గెలల కనిష్ఠ మద్దతు ధర రూ.25వేలుగా నిర్ణయించాలి. ఆయిల్‌పామ్ దిగుమతి సుంకం తగ్గింపు నిర్ణయాన్ని పునఃసమీక్షించాలి. హార్టికల్చర్ యూనివర్సిటీకి నిధులు మంజూరు చేయాలి" అని లేఖలో విజ్ఞప్తి చేశారు.

# ఇందిరా మహిళా శక్తి భవనాల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలి

**- రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క**
**- జూన్ 12న పండగ వాతావరణంలో పాఠశాలల పున:ప్రారంభం**
**- సీ.ఎస్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లతో సమీక్ష**





**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 09**
మహిళా సమాఖ్య కార్యకలాపాల నిర్వహణ కోసం ఆయా జిల్లాలలో చేపట్టిన నూతన ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణాలను యుద్ధ ప్రాతిపదికన చేపట్టి, నవంబర్ నెల లోపు పూర్తి చేసేలా చొరవ చూపాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) సూచించారు. సోమవారం హైదరాబాద్ నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు తో కలిసి మంత్రి సీతక్క, బడి బాట, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్లను సమన్వయం చేసుకుంటూ నిర్దేశించుకున్న గడువు లోపు మహిళా శక్తి భవనాల నిర్మాణ పనులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలకు ఏకరూప దుస్తులు కుట్టి ఇచ్చే బాధ్యతలను మహిళా సంఘాలు సమర్ధవంతంగా నిర్వహించాయని, ఇప్పటికే 90 శాతం వరకు 12 లక్షల 83 వేల పైచిలుకు యూనిఫామ్ ల స్టిచ్చింగ్ పూర్తయ్యిందని అభినందించారు. మిగతా పది శాతం పనులను కూడా వేగంగా జరిపించాలని, విద్యా సంవత్సరం ప్రారంభం అయ్యే నాటికి ప్రతి విద్యార్థికి ఏకరూప దుస్తులు అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జూన్ 12న పాఠశాలల పునః ప్రారంభోత్సవం పండుగ వాతావరణంలో జరగాలని, ప్రజాప్రతినిధులను సమన్వయము చేసుకుని విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయాలని మంత్రి సూచించారు. పాఠశాలల పునః ప్రారంభోత్సవం సందర్భంగా పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని, పరిసరాలను పరిశుభ్రం చేయించాలని, వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, విష సర్పాలు, క్రిమి కీటకాలు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. అదేవిధంగా అంగన్వాడీలను బలోపేతం చేయాలని, అవసాన దశలో ఉన్న సెంటర్లను తక్షణమే వేరొక చోటికి మార్చాలని ఆదేశించారు. అన్ని అంగన్వాడీలలో మౌలిక వసతులు కల్పించాలని, రాష్ట్రంలో త్వరలో 1000 అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాలు నిర్మించనున్నా మని తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలనే లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక కార్యక్రమాలు చేపట్టామని, ఇందులో భాగంగా మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ పంప్ లను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. జిల్లాలలో పెట్రోల్ పంప్ ఏర్పాటుకు అనువైన స్థలాలను ఎంపిక చేయాలని, ఒక పెట్రోల్ పంప్ ఏర్పాటు వల్ల అనేక కుటుంబాలు బాగు పడతాయని మంత్రి సూచించారు. మహిళా సంఘాల ద్వారా రైస్ మిల్స్, సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల స్థాపన, ఆర్టీసీ అద్దె బస్సులు నడపడం వంటి అనేక కార్యక్రమాల అమలుకు చర్యలు తీసుకుంటున్నామని గుర్తు చేశారు. గ్రామీణ ప్రాంతాలు, గిరిజన ప్రాంతాల్లో మహిళలకు అవగాహన కల్పిస్తూ నూతన మహిళ సంఘాలను ఏర్పాటు చేయాలని, పేదరికం అధికంగా ఉండే ప్రాంతాలలో అవగాహన కల్పిస్తూ మహిళా గ్రూపుల వల్ల కలిగే ప్రయోజనాలను తెలియజేస్తూ వారిని స్వయం సహాయక సంఘాలలో సభ్యులుగా చేర్పించాలని అన్నారు. మహిళలు వ్యాపారాల నిర్వహణ కోసం ప్రైవేట్ వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి అధిక వడ్డీల వల్ల ఆర్థికంగా నష్టపోయే పరిస్థితి తలెత్తకుండా మహిళా సంఘాలలో వారిని విరివిగా చేర్పిస్తూ, మహిళా సాధికారత సాధన లక్ష్యానికి చొరవ చూపాలన్నారు. మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల ఏర్పాటు ప్రక్రియ గాంధీ జయంతి నాటికి పూర్తి చేయాలని అన్నారు. ప్రతి జిల్లాలో మహిళా సంఘాల ద్వారా విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు కోసం సబ్ స్టేషన్ పరిధిలో 8 ఎకరాల అనువైన భూమి పది రోజుల్లో గుర్తించాలని గడువు విధించారు.ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు మాట్లాడుతూ, 100 శాతం పిల్లలు బడులలో నమోదు కల్గి ఉండాలని అన్నారు. బడికి వచ్చే పిల్లలకు నాణ్యమైన విద్య అందేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని ఆదేశించారు. వేసవి సెలవులలో జిల్లా కలెక్టర్ల సహకారంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దాదాపు లక్షా 12 వేల మంది ఉపాధ్యాయులకు 5 రోజుల పాటు నూతన బోధన పద్ధతులపై విజయవంతంగా శిక్షణ అందించామని అన్నారు. పాఠశాలలు ప్రారంభించిన మొదటి రోజే పాఠ్య పుస్తకాలు, ఏక రూప దుస్తుల పిల్లలకు పంపిణీ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. బడి బాట కార్యక్రమం ద్వారా ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న సదుపాయాలు, ఏ.ఐ టూల్స్ ద్వారా అందిస్తున్న ప్రాథమిక విద్య, డిజిటల్ తరగతులు, పాఠశాలల్లో వచ్చిన మార్పులను వివరిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాల సంఖ్య గణనీయంగా పెరిగేలా చూడాలన్నారు. ప్రభుత్వ బడులను క్రమం తప్పకుండా ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ, పనితీరు మెరుగుపడేలా, నాణ్యమైన విద్యా బోధన జరిగేలా కృషి చేయాలని కలెక్టర్లకు హితవు పలికారు. ప్రభుత్వ పాఠశాలల ఏకరూప దుస్తులు కుట్టిన మహిళలందరికి కుట్టు కూలీ 75 రూపాయల చొప్పున ప్రభుత్వం విడుదల చేసిందని, ఈ నిధులను సంబంధిత మహిళలకు త్వరగా చేరేలా చూడాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, డీఆర్డీఓ సాయాగౌడ్, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, జిల్లా సంక్షేమ అధికారి రసూల్ బీ, డీపీఓ శ్రీనివాస్, పంచాయతీరాజ్ ఈ.ఈ శంకర్, ఏపీడీ రవీందర్, ఐకెపి డీపీఎం సాయిలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన డోర్నకల్ ఎమ్మెల్యే దంపతులు

**మహబూబాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 09 :**



తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ స్పీకర్‌గా నియమితులైన డాక్టర్ రామచంద్ర నాయక్, వారి సతీమణి డాక్టర్ ప్రమీల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు తెలంగాణ శాసనసభ డిప్యూటీ స్పీకర్ పదవికి ఏకగ్రీవంగా ఎన్నికైన డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రాంచందర్ నాయక్ సోమవారం ఉదయం జూబ్లీహిల్స్‌లోని ముఖ్య మంత్రి అధికార నివాసంలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిశారుఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, తనపై పెట్టిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలుపుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థ పటిష్టతకు, శాసనసభ గౌరవానికి తగిన విధంగా పనిచేస్తానని డాక్టర్ నాయక్ పేర్కొన్నారుబాబా సాహెబ్ అంబేద్కర్ చూపిన దారిలో బాపూజీ ఆశయాల మేరకు ప్రజల సమగ్ర అభివృద్ధే నా లక్ష్యం.జై బాపూ జై భీమ్ జై జగత్ అనే నినాదం నా నాయకత్వ ధర్మానికి మార్గదర్శకం అని డాక్టర్ రామచంద్ర నాయక్ అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డాక్టర్ నాయక్‌ను అభినందిస్తూ, డిప్యూటీ స్పీకర్‌గా పూర్తిస్థాయి సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారన్నారు రాష్ట్ర శాసనసభ పనితీరు మరింత సమర్థవంతంగా కొనసాగేందుకు బాధ్యతాయుతంగా పనిచేయగలరని సీఎం ఆశాభావం వ్యక్తం చేశారన్నారు.

## ప్రజావాణికి 135 ఫిర్యాదులు

**నిజామాబాద్, ప్రతినిధి (మన వెలుగు) జూన్ 09 :**



ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అంకిత్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 135 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్ లతో పాటు, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీపీఓ శ్రీనివాస్, ఏసీపీ వెంకటేశ్వర్ రావు లకు అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కాలూరు జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ స్థలాన్ని ప్రైవేటు వ్యక్తులు కబ్జా

**- అక్రమ నిర్మాణాన్ని ఆపివేయాలి కలెక్టర్ కి వినతి**
**- పి డి స్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్**



**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 09:**
ఒకటవ డివిజన్ కాలూరు జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ స్థలాన్ని కాపాడాలని, అక్రమంగా నిర్మిస్తున్న నిర్మాణాన్ని ఆపివేయాలని కోరుతూ పిడిస్ యూ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా పి డి స్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్ మాట్లాడుతూ,నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ 1వ డివిజన్ పరిధిలోని కాలూరు జెడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ స్థలాన్ని ప్రైవేటు వ్యక్తులు కబ్జా చేశారని, ఈ కబ్జాల నుండి స్కూలు స్థలాన్ని కాపాడాలని స్కూల్ పూర్వ విద్యార్థులు, గ్రామ అభివృద్ధి కమిటీ, మేము పి డి స్ యూ విద్యార్థి సంఘంగా జిల్లా అధికారులకు, ఎమ్మెల్యే, కలెక్టరు, కు గతంలోనే ఫిర్యాదు చేసినారని తెలిపారు. కాలూర్ గ్రామానికి చెందిన ముస్కె సంతోష్ అనే వ్యక్తి ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా, జెడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ స్థలంలో ఇంటి నిర్మాణం చేపడుతున్నారన్నారు. స్కూలుకు సంబంధించిన సుమారు 20 గజాల స్థలాన్ని అక్రమంగా కబ్జా చేస్తూ ముస్కె సంతోష్ ఇంటి నిర్మాణం చేపడుతున్నారన్నారు. ఈ విషయమై చర్యలు తీసుకోవాలని మేము ఫిర్యాదు చేస్తే, మున్సిపల్ అధికారులు స్పందించి నిర్మాణ పనులను ఆపివేశారన్నారు. కానీ నాలుగు నెలల తర్వాత తాజాగా నిన్నటి నుండి మళ్లీ ఇంటి నిర్మాణ పనులు చేపట్టినారన్నారు. ఈ విషయమై మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేస్తే, అనుమతి ఇచ్చారని తెలిసిందన్నారు. కానీ స్కూలు స్థలం కబ్జా జరుగుతుంటే ఎలా అనుమతి ఇచ్చా రని ప్రశ్నిస్తే, అధికారులను తప్పుదోవ పట్టించి అనుమతి పొందారని, వెంటనే పనులు ఆపివేయిస్తామని ఆ రోజు పనులు ఆపివేశారని తెలిపారు.ప్రభుత్వ స్కూలు స్థలాన్ని కబ్జాకు వదిలి, నిర్మించిన ప్రహరీని చూయించి, స్కూలు స్థలాన్ని తన స్థలంగా చూయించి ముస్కె సంతోష్ అనుమతి పొందాడనీ స్పష్టమవుతున్నదని తెలిపారు. కావున తక్షణమే ఇంటి నిర్మాణా అనుమతిని రద్దు చేయాలని, ఈ అక్రమ నిర్మాణాన్ని ఆపి వేయించి, ప్రభుత్వ స్కూల్ స్థలాన్ని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి డి స్ యూ నాయకులు నసీర్, సంతోష్, సృజన్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా సమస్యలను పట్టించుకోని రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం

**- రైల్వే ఓవర్ బ్రిడ్జి ఆలస్యం కావడానికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు**
**- బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి.**

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 09 :**
రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉండి కూడా జిల్లా సమస్యలను పట్టించుకోవడంలేదని బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి అన్నారు.పార్టీ కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా నుంచి పీసీసీ అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్ ఉన్నా.. ఫలితం లేకుండా పోయిందన్నారు. ఉమ్మడి జిల్లాకు చెందిన కాంగ్రెస్ నేతలు ఈ నిర్లక్ష్య ధోరణిపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చి 18 నెలలు కావస్తున్నా మంత్రి పదవి ఇవ్వలేరని పేర్కొన్నారు. మాధవనగర్ రైల్వే ఓవర్ బ్రిడ్జి ఆలస్యం కావడానికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. రాష్ట్ర నిధులు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేయడంతోనే పనులు ఆలస్యం అవుతున్నాయని తెలిపారు. ఉమ్మడి జిల్లాలో రాష్ట్రస్థాయి నేతలు ఉన్న అభివృద్ధి చేయడం లేదని, కనీసం మంత్రి పదవికి నోచుకోవడం లేదన్నారు.వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా నాయకులు పోతన్కర్ లక్ష్మీనారాయణ, న్యాలం రాజు, నాగోల్ల లక్ష్మీనారాయణ, స్రవంతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఇందల్వాయి రామాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

**- వేములవాడలో రోజుకొక రాజన్న కోడె మరణిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు**
**- ఎమ్మెల్సీ కవిత ఆవేదన**

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 09 :**





ఆలయాల పైన ఏ మాత్రం శ్రద్ధ ఉన్నా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇందల్వా యి రామాలయం అభివృద్ధికి మరిన్ని నిధులు తీసుకొచ్చేం దుకు కృషి చేస్తానన్నారు.డిచ్ పల్లి లోని ఖిల్లా రాముల యాన్ని ఎమ్మెల్సీ కవిత సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతు..బీఆర్ఎస్ పార్టీ హయాం లో అన్ని గ్రామాల్లో చిన్న ఆలయాలను కూడా అభివృద్ధి చేశామన్నారు.రాష్ట్రంలోని ఆలయాల అభివృద్ధి కోసం కేసీఆర్ రూ 2 వేల కోట్లు ఖర్చు చేశారని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు.ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు.కాంగ్రెస్ నాయకులు మాయమాటలు చెప్పి మభ్యపెట్టారని ఆరోపించారు.మహిళలకు 2500 ఇచ్చేంత వరకు పోరాటం చేస్తామన్నారు.కల్యాణలక్ష్మిలో భాగంగా వెంటనే తులం బంగారం ఇవ్వాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు.

## నేడు మంత్రి హొదాలో ధర్మపురి నియోజవర్గానికి రానున్న అడ్లూరి

**- భారీ ర్యాలీతో స్వాగతం పలకనున్న కాంగ్రెస్ శ్రేణులు**

**జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) జూన్ 09 :**



మంత్రివర్గ విస్తరణలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన నూతన మంత్రులను ఎన్నుకోగా ధర్మపురి నియోజకవర్గ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మంత్రి హొదాలో ఆదివారం ప్రమాణ స్వీకారం చేసిన సంగతి విధితమే.కాగా తొలిసారిగా మంత్రి హొదాలో నేడు ధర్మపురి నియోజకవర్గానికి రానున్నారు. ఈ సందర్బంగా పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం పత్తిపాక క్రాస్ రోడ్డు నుండి ఆయనకు ఘన స్వాగతం పలికేందుకు కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున సిద్దమవుతున్నారు. ధర్మారం మీదుగా జగిత్యాల జిల్లా ఎండపల్లి, వెల్గటూర్, రాయపట్నం నుండి ధర్మపురి చేరుకోకున్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తన యాత్రన్ని ధర్మారం మండలం నుండి మొదలు పెడుతు న్నట్లు సమాచారం. మంత్రి పదవి వరించిన సందర్బంగా ర్యాలితో తరలి వచ్చి ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి వారిని దర్శించుకొని అడ్లూరి ప్రత్యేక పూజలు చేయనున్నా రు. అనంతరం ధర్మపురిలోని లక్ష్మీ నరసింహ గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని కార్యకర్తలతో సంబరాలు జరుపుకోనున్నట్లు పేర్కొన్నారు.

## ఎస్టీలకు క్యాబినెట్ లో సముచిత స్థానం కల్పించండి

**- ఉమ్మడి జిల్లాల బంజారా సంఘం సదర్ నాయకులు రాజు నాయక్**




**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 09 :**
రాష్ట్ర ప్రభుత్వం ఎస్టీలకు క్యాబినెట్లో సముచిత స్థానం కల్పించాలని ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బంజారా సదర్ సంఘం జిల్లా అధ్యక్షుడు రాజు నాయక్ అన్నారు. నగరంలోని ప్రెస్ క్లబ్ లో సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంజారా, లంబాడ ఓట్లతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నారని,అదేవిధంగా ఎస్టీలకు క్యాబినెట్లో సముచిత స్థానం కల్పించలేకపోతున్నార ని రాజు నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో ఎస్టీలకు సముచిత న్యాయం కల్పించాలని కొరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఎస్టీలు వెన్నుదన్నుగా నిలిచారని, దీనిని దృష్టిలో పెట్టుకుని రేవంత్ రెడ్డి క్యాబినెట్లో మంత్రి పదవి ఇవ్వాలని కోరారు. అంతగా ప్రాధాన్యత లేని డిప్యూటీ స్పీకర్, ప్రభుత్వ విప్ పదవులు కాకుండా క్యాబినెట్లో పదవులు కేటాయించి సరైన గుర్తింపు ఇవ్వాలని కోరారు. మేము ఎప్పటినుండో కాంగ్రెస్ పార్టీ నాయకులమే అని , మేము ప్రభుత్వానికి వ్యతిరేకంగా కాదు అని, మేము కాంగ్రెస్ పార్టీకి ఎప్పుడు అండగానే ఉన్నామని, బంజారాలకు సరైన హోదా కల్పించి మా సామాజిక వర్గ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజు నాయక్, మోహన్ నాయక్, కైలాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పేదవాడికి అన్యాయం జరిగితే సహించేది లేదు





**- గత ప్రభుత్వంలో గ్రీన్ లాండ్ మరియు ప్రభుత్వ భూములకు ఇండ్ల నిర్మాణానికి అనుమతులు**

**- ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకువస్తే చర్యలు తప్పవు**

**- అధికారుల తీరుపై మండిపాటు**

**- మహబూబాబాద్ శాసన సభ్యులు డాక్టర్ భూక్యా మురళీ నాయక్**

**మహబూబాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 09 :** మహబూబాద్ జిల్లా పట్టణకేంద్రం లోనీ మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అధికారుల రివ్యూ సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళీనాయక్ అధికారుల తీరుపై మండిపడ్డారు...గత 10 ఏండ్ల బిఆర్ఎస్ పాలనలో మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలో గ్రీన్ లాండ్ మరియు ప్రభుత్వ స్థలాలకు ఇండ్లు నిర్మించడానికి అధికారులు ఎలా అనుమతులు ఇచ్చారనిఅధికారులపై మండిపడ్డారు...అసలు ప్రజల అవసరాల కోసం వినియోగిం చుకోవాల్సిన గ్రీన్ ల్యాండ్లను ప్రభుత్వ స్థలాలను ఆక్రమిం చుకొని ఇతరుల ఇంటి నిర్మాణానికి అనుమతులు ఇవ్వడం సరికాదని వాటి పై తక్షణమే వివరణ ఇవ్వాలని అధికారు లకు ఆదేశించారు.అభివృద్ధి పథంలో మహబూబాబాద్ నియోజక వర్గం పరుగులు పెడుతున్న దీనికి.కొంత మంది అధికారులు తీరు తల నొప్పిగా మారిందన్నారు.ప్రజా పాలనలో రేవంత్ సర్కార్ లో నిరుపేదలకు ఇండ్లు,పేదల కడుపునిండా సన్న బియ్యం,ఉచిత విద్యుత్,ఉచిత బస్ వంటి పథకాలు,వీటితో పాటు పేదలకు మెరుగైన వైద్యం అందించాలని ఆరోగ్య శ్రీ లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజల ముందు ఉంచమని ఈ సందర్భంగా తెలియజేశారు. రానున్న వర్ష కాలం దృష్ట సీజనల్ వ్యాధులు వ్యాపించకుం డా ఉండేందుకు దోమల మందును పిచికారి చేయాలని,అలాగే మున్సిపాలిటీ పరిధిలో విధి లైట్ల సమస్య ను తక్షణమే పరిష్కరించాలని , డ్రైనేజ్ వ్యవస్థను క్లియర్ గా ఉంచుకోవాలని గ్రామాలలో డెంగ్యూ,మలేరియా,టైఫాయిడ్ వంటి వ్యాధులు వ్యాపించకుండా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు.అంతేకాకుండా రైల్వే ట్రాక్ తో ప్రజలు ఒక వైపు నుండి మరొక వైపుకు వెళ్ళాలన్న అనేక ఇబ్బందులు గురి అవుతున్నారు కావున వారి కోసం రైల్వే ఫుట్ ఓవర్ బ్రిడ్జి ను తక్షణమే నిర్మించాలని అధికారులను ఆదేశించారు.ప్రజలకు అందించాల్సిన సేవల విషయంలో ఎవరైనా అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు...ప్రతి ఒక్క అధికారి ప్రజలకు అందుబా టులో ఉండాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సమావేశంలో సంబధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బీఎల్ఓలకు గుర్తింపు కార్డులు పంపిణీ చేయాలి






**- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి**

**నిజామాబాద్, ప్రతినిధి (మన వెలుగు) జూన్ 09 :** బూత్ స్థాయి అధికారులకు (బీఎల్ఓ) గుర్తింపు కార్డులు పంపిణీ చేయాలని, ఈ నెల 25వ తేదీ లోపు ఈ ప్రక్రియను పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి సూచించారు. సోమవారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా సీఈఓ మాట్లాడుతూ, 1200 లకు పైగా ఓటర్లు ఉన్న చోట కొత్తగా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఇదివరకు 1500 వరకు ఓటర్లు ఉంటే ఒక పోలింగ్ కేంద్రంగా ఏర్పాటు చేశామని, ప్రస్తుతం 1200 లోపు ఓటర్లకు ఒక పోలింగ్ కేంద్రం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ మేరకు కొత్తగా గుర్తించిన పోలింగ్ కేంద్రాలతో కూడిన ప్రతిపాదనల జాబితాను ఈ నెల 20వ తేదీ లోపు పంపించాలని కలెక్టర్లకు సూచించారు. అదేవిధంగా అవసరమైన చోట కొత్తగా బూత్ లెవెల్ అధికారులను నియమించాలని, వారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా స్థానికులై ఉండాలని, ఒకవేళ అందుబాటులో లేని పక్షంలో అంగన్వాడీ కార్యకర్తలను నియమించవచ్చని తెలిపారు. ఎస్.ఎస్.ఆర్-2026 ప్రక్రియ కోసం చేపట్టాల్సిన కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని, ఈ నెల 15 వ తేదీ లోపు తమకు వివరాలు సమర్పించాలని సీఈఓ సూచించారు. వీడియో కాన్ఫరెన్సులో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, సౌత్, నార్త్ తహసీల్దార్లు బాలరాజు, విజయ్ కాంత్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సిబ్బంది సాత్విక్, విజయేందర్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక రైతాంగానికి సాగునీరు ఇవ్వాలి...6 గ్యారంటీలు అమలు



**- కోడి అమరేందర్ యాదవ్**

**పినపాక (మన వెలుగు) జూన్ 09 :** అశ్వాపురం మండల కేంద్రం లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, పినపాక నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు పిలుపు మేరకు, బూర్గంపహాడ్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోడి అమరేందర్ యాదవ్ ఆధ్వర్యంలో అశ్వాపురం మండల తహసీల్దార్ కు వినతి పత్రం ఇచ్చారు, ఈ సందర్భంగా వారు మాట్లాడతు, స్వతంత్ర కాలం నుండీ ఉమ్మడి ఖమ్మం జిల్లా లో ఒక్కటి అంటే ఒక్కటి కూడా సాగునిరు ప్రాజెక్టు లు లేవు, కానీ తెలంగాణ రాష్ట్రం సిద్దించిన తరవాత గౌరవ తెలంగాణ ముఖ్య మంత్రి వర్యులు కల్వకుంట్ల చంద్ర శేఖర్ రావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం లోని అశ్వాపురం మండలం అమ్మగారి పల్లి లో సీతారామ ప్రాజెక్ట్ సీతమ్మ సాగర్ ఎత్తి పోతల పథకం నెలకొల్పినారు,దాదాపు 95 శాతం పనులుపుర్తి చేసారు,అమలుగాని హామీల ఇచ్చి గద్దెనేక్కి న కాంగ్రెస్ ప్రభుత్వం హంగు అర్బటలు చేయ్యటం తప్ప, ముగ్గురు మంత్రులు ముందుగా ఖమ్మం జిల్లాకు నీటిని తరలిస్తున్నారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతు ఆంగానికి నీళ్లు ఇవ్వకపోవటం మాత్రం దుర్మార్గం, ఇప్పటి కైనా ఈ ప్రభత్వం మేల్కొని భద్రాద్రి జిల్లా కు సాగు నీరు ఇవ్వాలని రైతుల పక్షాన బిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుంది, అలాగే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18నెలలు గడిచింది, అధికారం లోకి వచ్చిన 100రోజుల లో 6 గ్యారెంటీలలోని 13అంశా లను తక్షణమే అమలు చేయవలసింది గా ప్రజలు తరుపున బిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి,మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెన్న అశోక్ కుమార్, అశ్వాపురం మాజీ ఉపసర్పంచ్ భూక్య చందూలాల్, నెలపట్ల సత్యనారాయణరెడ్డి చిలక వెంకట రామయ్య, గొర్రెముచ్చు వెంకటరమణ, తూము చిన్న రాఘవులు, మామిళ్ళ రాము, తాటి ఈశ్వర్, మిట్ట కంటి సురేందర్ రెడ్డి, చల్లా రాజు, మందా హుస్సేన్, భగవతపు సతీష్,శివారపు డాక్టర్ బాబు, ఎండి జీలని, తోకల వెంకటేశ్వర్లు, పిట్టా చంటి, సందీప్, కలవ శాంసన్,మేకల భాస్కర్ తదితర యువజన నాయకులు పాల్గొన్నారు.

# యూసఫ్ గూడ కృష్ణానగర్ లో జోరుగా అక్రమ నిర్మాణాలు





**అనుమతులు లేని అదనపు అంతస్తుల అక్రమ నిర్మాణాలు**

**మామూళ్ల మత్తులో టౌన్ ప్లానింగ్ అధికారులు**

**జూబ్లీహిల్స్ ప్రతినిధి (మనవెలుగు) జూన్ 09 :**



యూసఫ్ గూడ పరిధిలోని కృష్ణానగర్ లో అక్రమ నిర్మాణాలు యాదేచ్చగా కొనసాగిస్తున్నారు. సదరు అక్రమ నిర్మాణదారుడు యదేచ్చగా నిబంధనలకు విరుద్ధంగా అనుమతులకు మించి అంతస్తులు అక్రమంగా నిర్మిస్తున్నాడు. ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తెచ్చినా హైకోర్టు అధికారులకు ఎన్నిసార్లు మొట్టికాయలు వేసిన ఆగని అక్రమ నిర్మాణాలు. బాధ్యత కలిగిన అధికారులు తమకేమీ పట్టనట్టుగా అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడానికి వెనుకడుగు వేస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. టౌన్ ప్లానింగ్ అధికారుల వద్ద అన్ని ఆధారాలు ఉన్నప్పటికీ వారు ఈ అక్రమ నిర్మాణాల పై చర్యలు ఎందుకు తీసుకోలేకపోతున్నారని ప్రజలు మండిపడుతున్నారు. మామూళ్ల మత్తుకు అలవాటు పడిన టౌన్ ప్లానింగ్ అధికారులకు ఈ అక్రమ నిర్మాణం వద్ద నుండి పెద్ద మొత్తంలో ముడుపులు అందాయని అందుకే వారు మౌనం వహిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. టౌన్ ప్లానింగ్ అధికారులు బాధ్యతగా ఉన్నట్టయితే ఇలాంటి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుని ప్రభుత్వానికి ఆదాయం సమకూరేలా చేయాలే తప్ప ఇలా అక్రమ సంపాదనకు పాల్పడడం హేయమైన చర్య అని ప్రజలు ఛీ కొడుతున్నారు. ప్రజలు కట్టిన పన్నులను లక్షల్లో వేతనాలుగా తీసుకుంటూ ప్రభుత్వం కోసం ప్రజల కోసం పనిచేయాలే తప్ప వ్యక్తిగత ఆదాయం కోసం పనిచేయడం ఎంతవరకు సబబు అని ప్రజలు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా టౌన్ ప్లానింగ్ అధికారులు నిజంగా బాధ్యత కలిగిన అధికారులే అయితే తమపై ఉన్న మచ్చను తొలగించుకొని వెంటనే ఈ అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా కాపాడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# అత్యవసర సమయంలో రక్తదానం చేసిన యువకులు




**మెట్ పల్లి (మన వెలుగు) జూన్ 09 :** కోరుట్ల పట్టణంలోని శ్రీ సాయి న్యూ లైఫ్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న సుల్తాన అను మహిళకు అత్యవసర చికిత్స నిమిత్తం 2 యూనిట్లు ఒ పాజిటివ్ రక్తం అవసరం అని పేషెంట్ కుటుంబ సభ్యులు డోనర్ కోసం వెతుకుతూ రక్తదాతల అనుసంధాన కర్త మెట్పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు - మహమ్మద్ ఖుతుబద్దీన్ పాషా, ఎనుగందుల ఉదయ్ కుమార్ ని సంప్రదించగా మెట్పల్లి పట్టణంలోని ఎం ఎం ఎం సెల్ పాయింట్ యజమాని, సామాజిక సేవకుడు చిట్యాల మహేష్ కి సమాచారం తెలుపగ మహేష్ తనతో పాటు కోరుట్ల పట్టణానికి చెందిన మహేష్ బావ రాచకొండ రాజవేణు కూడా రక్తదానం చేస్తాడని ఇద్దరు కలిసి మెట్పల్లి పట్టణంలోని బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి రక్తదానం చెయ్యడం జరిగింది.మహేష్, రాజవేణు అత్యవసర సమయంలో ఒ పాజిటివ్ రక్తం అవసరం అని సోషల్ మీడియాలో సమాచారం వస్తే ఎక్కడికైనా వెళ్లి రక్తం, ప్లేటెల్ దానం చేసి వస్తారు.అత్యవసర సమయంలో రక్తదానాం చేసి ప్రాణధాతగా నిలిచిన చిట్యాల మహేష్ ని మరియు రాచకొండ రాజవేణు ని బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, ఖుతుబద్దీన్ పాషా, ఉదయ్ కుమార యువజన సంఘాల సభ్యులు, పేషెంట్ బంధువులు, స్నేహితులు అభినందించారు.

## జాతీయ పసుపు బోర్డు ప్రధాన కార్యాలయ ప్రారంభానికి కేంద్ర హెూం శాఖ మంత్రి అమీషా రాక



**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 09 :** నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జాతీయ పసుపు బోర్డు ప్రధాన కార్యాలయాన్ని కేంద్ర హెూం శాఖ మంత్రి అమీషా ప్రారంభించనున్నట్లు ఎంపీ ధర్మపురి అరవింద్ తెలిపారు. సోమవారం జాతీయ పసుపు బోర్డు ఛైర పల్లె గంగారెడ్డితో కలిసి ఢిల్లీలో హెూం మంత్రి అమిత్ షాను కలిశారు. కార్యాలయ ప్రారంభోత్సవ అధికారిక ఆహ్వానాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ అర్వింద్ మాట్లాడు తూ.. కార్యాలయ ప్రారంభోత్సవంతో పాటు పసుపు బోర్డు అధికారిక లోగోను కూడా ఆవిష్కరిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం జూన్ చివరి వారంలో ఉంటుందని స్పష్టం చేశారు. నిజామాబాద్ లోని రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని జాతీయ పసుపు బోర్డుకు కేటాయిస్తూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసిన విషం తెలిసిందే.

# డెహ్రాడూన్ చేరుకున్న చిరంజీవి అనిల్ రావిపూడి టీం

టాలీవుడ్ స్టార్ యాక్టర్ చిరంజీవి ప్రస్తుతం బ్యాక్ టు- బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. ఇప్పటికే బింబిసార ఫేం మల్లిడి వశిష్ఠ దర్శకత్వంలో నటిస్తున్న విశ్వంభర షూటింగ్ పూర్తి చేశాడు. విశ్వంభర మూవీ విడుదలకు సంబంధించిన కొత్త అప్‌డేట్ రావాల్సి ఉంది. మరోవైపు అనిల్ రావిపూడి డైరెక్షన్‌లో చిరంజీవి నటిస్తున్న మెగా 157 ప్రాజెక్ట్ కూడా సెట్స్‌పైకి వెళ్లింది. ఇప్పటికే ఓ షెడ్యూల్ పూర్తయినట్టు- వార్తలు కూడా వచ్చాయి. తాజాగా చిరంజీవి అనిల్ రావిపూడి టీం డెహ్రాడూన్‌లో ల్యాండ్ అయింది. మెగా 157 నెక్ట్స్ షెడ్యూల్ డెహ్రాడూన్‌లో ప్లాన్ చేసింది అనిల్ రావిపూడి టీం. ఎప్పుడో మొదలైన విశ్వంభర కోసం చాలా కాలంగా ఎదురుచూస్తూ నిరాశలో ఉన్న అభిమానులలో అనిల్ రావిపూడి జెట్‌స్పీడ్‌లో మెగా 157 మూవీ షూటింగ్ కొనసాగిస్తూ ఫుల్ జోష్ నింపుతున్నాడు. ఈ సినిమాను షైన్ స్కీన్స్ పతాకంపై సాహు గారపాటి, చిరంజీవి కుమార్తె సుస్మిత సంయుక్తంగా నిర్మిస్తున్నారు. చిరంజీవి ఈ చిత్రంలో తన రియల్ లైఫ్ నేమ్ శంకర్ వరప్రసాద్ పాత్రలో కనిపించనున్నాడు. ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నాడు. .




# అఖిల్ అక్కినేని వెడ్డింగ్ రిసెప్షన్

## రాజకీయ, సినీ ప్రముఖుల హాజరు



అఖిల్ అక్కినేని వెడ్డింగ్ రిసెప్షన్ అన్నపూర్ణ స్టూడియోస్‌లో సందడిగా జరిగింది. ఈ వేడుకకు సంబంధించిన కొన్ని ఫొటోలను 'అన్నపూర్ణ స్టూడియోస్' సంస్థ సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. ప్రస్తుతం అవి వైరల్‌గా మారాయి. అఖిల్- జైనబ్ వివాహం ఈ నెల 6న శుక్రవారం నాగార్జున నివాసంలో జరిగిన సంగతి తెలిసిందే. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, సినీ అగ్ర కథానాయకుడు మహేశ్‌బాబు దంపతులు, కోలీవుడ్ హీరో సూర్య, డైరెక్టర్ వెంకీ అట్లూరి తదితరులు వధూవరులను ఆశీర్వదించారు. మరికొందరు సినీ ప్రముఖులతోపాటు- రాజకీయ నాయకులు, క్రీడాకారులు విచ్చేశారు. హైదరాబాద్ నగరంలో పుట్టి పెరిగిన జైనబ్ పలు వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. థియేటర్ ఆర్టిస్ట్‌గా, పెయింటర్‌గానూ ఆమెకి మంచి పేరుంది. పలు దేశాల్లో ఆమె తన పెయింటింగ్స్‌తో ప్రదర్శనలు నిర్వహించారు. ఆమె సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ కూడా! కొన్నేళ్లుగా అఖిల్... జైనబ్ ప్రేమలో ఉన్నారు. ఇరు కుటుంబాల అంగీకారంతో ఈ ఇద్దరూ పెళ్లితో ఒక్కటయ్యారు.



# నెట్టింట పాపులర్.. మన సీత

హీరోయిన్ మృణాల్ ఠాకూర్ గురించి అందరికీ తెలిసిందే. తన అందం, అభినయంతో ఈ ముద్దుగుమ్మ.. స్పెషల్ ఫ్యాన్ బేస్ ను సంపాదించుకుంది. 2018లో 'లవ్ సోనియా' చిత్రంతో బాలీవుడ్‌లో అడుగు పెట్టి.. ఆ తర్వాత 'తుఫాన్', 'ధమాక', 'జెర్సీ' సినిమాల్లో నటించింది. అదే సమయంలో దుల్కర్ సల్మాన్‌తో 'సీతారామం' మూవీతో టాలీవుడ్ ఎంట్రీ- ఇచ్చి.. సీతాగా అందరి మనసులు దోచేసింది. తన వింటేజ్ లుక్, మెస్మరైజింగ్ యాక్టింగ్ తో తెలుగు ప్రేక్షకులను కట్టిపడేసింది. అయితే తాజాగా ఈ ముద్దుగుమ్మకు సంబంధించిన న్యూస్ ఒకటి వైరల్ అవుతుంది..సోషల్ మీడియాలో మోస్ట్ పాపులర్ యాక్ట్రెస్‌గా నిలిచింది మన సీత. నెట్టింట ఆమె కోసమే ఎక్కువగా మాట్లాడుకున్నారట. ఎందుకంటే ఆమెకు సంబంధించిన పిక్స్ ఎప్పుడూ వైరల్ అవుతూనే ఉంటాయి. సినిమాలతో బిజీగా ఉన్నా.. నెట్టింట ఎప్పటికప్పుడు కొత్త పిక్స్ ను షేర్ చేస్తుంటుంది మృణాల్. హీట్ పుట్టించే ఫొటోలతో పాటు- స్పైసీ క్లిక్స్ ను పోస్ట్ చేస్తుంటుంది. ఆమె క్యాప్షన్ కూడా క్రేజీ ఉంటాయి. దీంతో అమ్మడు పోస్టులు ఎప్పుడు ట్రెండింగ్ లోనే ఉంటాయి. మొత్తానికి ఆమె ఇప్పుడు నెట్టింట మోస్ట్ పాపులర్ నటి అనే అరుదైన ఘనత సాధించింది.

# ఈసారి గర్జన మరింత గట్టిగా!



కథానాయకుడు నందమూరి బాలకృష్ణ 111వ చిత్రం ఖరారైంది. దీనికి గోపీచంద్ మలినేని దర్శకత్వం వహించనున్నారు. 'వీరసింహారెడ్డి' విజయం తర్వాత వీళ్లిద్దరి కలయికలో రూపొందనున్న రెండో సినిమా ఇది. వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీశ్ కిలారు నిర్మించనున్నారు. ఈ నెల 10న బాలయ్య పుట్టినరోజును పురస్కరించుకుని ఆదివారం ఈ ప్రాజెక్ట్‌ను అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా దర్శకుడు గోపీచంద్ మలినేని ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. "ఈసారి మా గర్జన మరింత గట్టిగా ఉండనుంది. బాలకృష్ణతో కలిసి మరోసారి పని చేస్తున్నందుకు ఎంతో ఆనందంగా ఉంది. ఇది చరిత్రలో నిలిచిపోయే సినిమా అవుతుంద"ని పేర్కొన్నారు. "చరిత్రను.. భారీ యాక్షన్‌ను ముడిపెట్టి ఓ వినూత్నమైన ఎపిక్ స్టోరీతో దీన్ని రూపొందించనున్నాం. ఇందులో బాలయ్య మునుపెన్నడూ చూడని విధంగా శక్తిమంతమైన పాత్రలో కనిపించనున్నారు. ప్రస్తుతం స్క్రిప్ట్, ప్రీ ప్రొడక్షన్ పనులు ముగింపు దశలో ఉన్నాయి" అని చిత్ర నిర్మాణ సంస్థ తెలిపింది. ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాల్ని త్వరలో వెల్లడించనున్నారు.



# మణిరత్నంతో సినిమా చేయాలని ఉంది: అమీర్ ఖాన్

తరచు వార్తల్లో నిలిచే బాలీవుడ్ స్టార్ హీరోల్లో అమీర్ ఖాన్ ఒకరు. హింది తో పాటు తెలుగు, తమిళం భాషలోనే కాకుండా దక్షిణాదిలో కూడా మంచి గుర్తింపు తెచ్చుకున్న ఆయన. విభిన్న కథలు, విభిన్న పాత్రలతో ఆడియన్స్‌ని అలరిస్తూ ఉంటారు. ప్రస్తుతం 'సీతారే జమీన్ పర్ ' అనే చిత్రం జూన్ 20న ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ప్రజంట్ ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా వరుస ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. ఇందులో భాగంగా తాజాగా తమిళ దిగ్గజ దర్శకుడు మణిరత్నం గురించి ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. అమీర్ ఖాన్ మాట్లాడుతూ.. 'సౌత్‌లో నాకు మణిరత్నం సినిమాలు అంటే చాలా ఇష్టం. ఆయన మంచి విజనరీ. ఎలాంటి సినిమాలను అయినా చాలా బ్యాలెన్స్ చేయగలరు.. చెన్నై వెళ్ళినప్పు డల్లా ఆయనను కలుస్తుంటాను. ఎన్నో సార్లు మేమిద్దరం కలిసి పని చేయాలని అనుకున్నాం కానీ ఏదో ఒక అడ్డంకి వచ్చేది. ఓ సారి మా ఇద్దరి కాంబోలో 'లజో' అనే మూవీ కూడా అనుకున్నాం. కానీ, అనుకోని కారణాలతో అది చేయలేకపోయాం. కానీ ఎన్నటికైనా మణిరత్నం గారితో మూవీ చేయాలని ఉంది. అది భవిష్యత్‌లో నెరవేరుతుందనే ఆశ నాకుంది. ' అంటూ అమీర్ ఖాన్ మణిరత్నం గురించి క్రేజీ కామెంట్స్ చేశాడు. ప్రజంట్ ఈ మాటలు వైరల్ అవుతున్నాయి.

# గోడదూకి సెట్‌కి వెళ్లిన అనుపమ్



ప్రభాస్ హీరోగా హను రాఘవపూడి దర్శకత్వంలో 'ఫౌజీ' (వర్కింగ్ టైటిల్) చిత్రంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో అనుపమ్ ఖేర్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. ఇందులో భాగంగానే అనుపమ్ ఈ సినిమా షూటింగ్‌లో పాల్గొనడానికి గోడదూకాల్సి వచ్చినట్లు తెలిపారు. దీనికి సంబంధించిన వీడియోను ఇన్‌స్టా వేదికగా పంచుకున్నారాయన. "నా 40ఏళ్ల సినీ ప్రయాణంలో నేను నా షూటింగ్ లొకేషన్లలోకి ఎన్నో మార్గాల ద్వారా ప్రవేశించాను. కానీ ఈ రోజు ఇలా సెట్లోకి వెళ్లడం ప్రత్యేకంగానే కాకుండా చాలా కామెడీగా కూడా ఉంది. ప్రస్తుతం నేను ప్రభాస్ నటిస్తున్న సినిమా షూటింగ్ కోసం హైదరాబాద్‌లో ఉన్నాను. ఈ ప్రయాణాన్ని సాహసోపేతం చేయాలని మా డ్రైవర్ అనుకున్నాడు. మేము అడవిలాంటి ప్రదేశంలోకి చేరుకున్నాం. తీరా చూస్తే అది డెడ్ ఎండ్ అని తెలిసింది. కార్‌ని రివర్స్ చేయలేకపోయాము. దీంతో ఏం చేయాలో తెలియలేదు. మా కారు పక్కనే సినిమా షూట్ కూడా జరుగుతోంది. దాంతో చేసేది లేక ఇలా గోడ దూకి లొకేషన్‌లోకి అడుగుపెట్టాను" అంటూ రాసుకొచ్చారు. దీంతో 70ఏళ్ల వయసులోనూ అనుపమ్ ఇలా గోడ దూకడం నెటిజన్ల దృష్టిని ఆకర్షిస్తోంది.

# నీ ప్రేమ నిరంతర ప్రయాణం

## విఘ్నేష్‌కు విషెస్ చెప్పిన నయనతార




కోలీవుడ్ రొమాంటిక్ కపుల్స్‌లో లేడీ సూపర్ స్టార్ నయనతార, దర్శకుడు విఘ్నేశ్ శివన్ జంట ఒకటి. సుమారు ఏడేండ్ల పాటు- ప్రేమించుకున్న వారు పెద్దల అంగీకారంతో వివాహ బంధంతో ఒకటయ్యారు. పెళ్ళైన 4 నెలలకే సరోగసి పద్ధతి ద్వారా నయన్, విఘ్నేశ్ శివన్ దంపతులు కవల పిల్లలకు తల్లిదండ్రుల య్యారు. ఇక నేడు ఈ జంట మూడో పెళ్లిరోజు. ఈ సందర్భంగా విఘ్నేశ్ శివన్‌కు నయన్ సోషల్ మీడియా ద్వారా స్పెషల్‌గా పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపింది. విఘ్నేశ్‌పై తనకున్న ప్రేమను వ్యక్తపరుస్తూ.. క్యూట్ ఫొటోలను కూడా పంచుకుంది..ఒకరిపై ఒకరు అంతగా ఎలా ప్రేమ చూపుతారే? ఇది ఎప్పటికీ సమాధానం దొరకని ఆశ్చర్యపరిచే విషయం. కానీ.. నీ రూపంలో దానికి నాకు సమాధానం దొరికింది. నీ ప్రేమను వర్ణించడానికి నాకు మాటలు చాలవు. నా మనసు కోరుకునే ప్రేమవు నువ్వు. ఇద్దరిగా ప్రారంభమైన మన ప్రయాణం నలుగురుగా మారింది. ఇంతకు మించి కోరుకోవడానికి ఏముంది. స్వచ్ఛమైన ప్రేమ ఎలా ఉంటుందో నువ్వు నాకు చూపించావు. నా జీవిత భాగస్వామికి పెళ్లి రోజు శుభాకాంక్షలు' అంటూ నయనతార శుభాకాంక్షలు తెలిపింది. ప్రస్తుతం ఈ ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. అవి చూసిన నెటిజన్లు నయన్- విఘ్నేశ్ జంటకు శుభాకాంక్షలు చెబుతున్నారు.

# రాజమౌళి మూవీలో విలన్ పాత్ర

## - సున్నితంగా తిరస్కరించిన విక్రమ్





ప్రపంచవ్యాప్తంగా సినీ ప్రేక్షకులంతా ఆత్రుతగా ఎదురుచూస్తున్న ప్రాజెక్ట్ లో రాజమౌళి- మహేశ్ ప్రాజెక్ట్ ఒకటి. భారీ స్థాయిలో రూపొందిస్తున్న ఈ మూవీలో అగ్ర తారలు ఇందులో భాగం కానున్నారు. అయితే తాజాగా ఓ వార్త వైరల్ అవుతుంది. ఏంటంటే.. తమిళ స్టార్ హీరో విక్రమ్ న్ను ఈ చిత్రంలో కీలకపాత్ర కోసం ఎంపిక చేయగా ఆయన ఈ ఆఫర్‌ను సున్నితంగా రిజెక్ట్ చేశారట. అది విలన్ పాత్ర కావడంతో ఆయన నో చెప్పారని సమాచారం. విక్రమ్ విలన్ రోల్ చేయకూడదని నిర్ణయించుకోవడంతో ఈ అవకాశాన్ని రిజెక్ట్ చేశారని టాక్. దీంతో ఈ పాత్రలో పృథ్వీరాజ్ సుకుమారన్ నటించనున్నట్లు- తెలుస్తోంది. ప్రజంట్ ఈ వార్త వైరల్ గా మారింది. ఇక ప్రస్తుతం దీని షూటింగ్ శరవేగంగా జరుగుతున్నప్పటికీ. ఇంతవరకు ఈ మూవీలోని ఒక్క పాత్రకు సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడలేదు. కాగా.. ఇందులో ఆర్.మాధవన్ ఓ కీలక పాత్రలో నటించనున్నట్టు- కూడా ఇటీ-వల టాక్ వినిపించింది. త్వరలోనే ఆయన సెట్స్ లోకి అడుగు పెట్టనున్నట్లు- ప్రచారం. ప్రజంట్ మాధవన్ కూడా డిఫరెంట్ కం-టె-ంట్‌ను ఎంచుకుంటు మంచి మంచి సినిమాలు సిరీస్‌లో నటిస్తూ ఫామ్ లోనే ఉన్నారు. కానీ దీని గురించి